క్లుప్తంగా

ఎంఈఓగా గడ్డి శ్రీనివాస్



ఎస్ఎస్‌తాడ్వాయి: తాడ్వాయి మండల విద్యాశాఖ అధికారిగా పీజీ హెచ్ఎం గడ్డి శ్రీనివాస్‌ను నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థరెడ్డి సోమవారం ఉత్తర్వుల జారీ చేశారు. గతంలో మండల ఇన్‌చార్జ్ ఎంఈఓగా పని చేసిన ఇందిరానగర్ పీజీ హెచ్ఎం రేగ కేశవరావు గత నెల పదవి విరమణ పొందారు. మంగపేట మండలంలోని కామాలపూర్‌లోని జెడ్పీ పాఠశాలలో పీజీ హెచ్ఎంగా పని చేస్తున్న శ్రీనివాస్‌ను తాడ్వాయి ఎంఈఓ(ఎఫ్ఏసీ) నియమించారు. నేడు (మంగళవారం) మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించనున్నారు. గతంలో ఆయన ఏటూరునాగారం ఇన్‌చార్జ్ ఎంఈఓగా కూడా పని చేశారు.

నియామకం



గోవిందరావుపేట: మండల పరిధిలోని పస్రా నాగారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కూరాకుల సమ్మయ్యకు హెచ్ఆర్‌పీపీఎస్ (హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్) రాష్ట్ర జనరల్ సెక్రటరీగా సోమవారం నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

నేడు వైద్యశిబిరం

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో నేడు(మంగళవారం)భద్రాచలం ఐటీడీఏ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వాజేడు వైద్యాధికారి మహేందర్ సోమవారం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పలు వ్యాధులపై పరీక్షలను నిర్వహించడంతో పాటు మందులను అందించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాదకద్రవ్యాలు రవాణా చేయొద్దు



వెంకటాపురం(ఎం) : మాదకద్రవ్యాలు రవాణా చేసిన, తాగిన కఠిన చర్యలు తప్పవని వెంకటాపురం ఎస్సై చల్లా రాజు హెచ్చరించారు. సోమవారం నార్కొటిక్ డాగ్ సాయంతో మండలంలోని నల్లగుంటలో కిరాణా షాపులను తనిఖీ చేశారు. అదే విధంగా వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు ఎవరైనా రవాణా చేసినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డాగ్‌స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థల పరిశీలన

వాజేడు: మండల పరిధిలోని పేరూరు గ్రామంలో నిర్మించతల పెట్టిన గ్రామ పంచాయతీ భవన స్థలాన్ని ఎంపీడీఓ శ్రీకాంత్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, గ్రామస్తులతో కలిసి సోమవారం పరిశీలించారు. త్వరలోనే భవన నిర్మాణ పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

గేట్ వాల్వ్‌కు తుప్పు.. బయటకు వస్తున్న నీరు

చెరువుకు బుంగ అని ప్రచారం

వాజేడు: మండల పరిధిలోని కొంగాల గ్రామ సమీపంలో ఉన్న చెరువుకు బుంగ పడినట్లు సోమవారం ప్రచారం జరిగింది. కొందరు అధికారులకు ఫోన్ చేసి బుంగ పడినట్లు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన అధికారులు చెరువు వద్దకు పంపించి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. చెరువుకు బుంగ పడలేదని నీటిని విడుదల చేసే గేట్ వాల్వ్ వద్ద ఏర్పాటు చేసిన గేట్‌కు సంబంధించిన రేకు తుప్పు పట్టి విరిగి పోయినట్లు గుర్తించారు. అక్కడి నుంచి నీరు నేరుగా కాల్వల ద్వారా పంట పొలాలకు చేరుతుంది. అయితే విరిగి పోయిన గేట్‌వాల్వ్‌ను త్వరలోనే ఏర్పాటు చే యనున్నట్లు అధికారులు తెలిపినట్లు స్థానికులు తెలిపారు. కాగా నీరు వృథాగా పోకుండా సానికులు విరిగిన గేట్ వాల్వ్ పాంతంలో మట్టి సంచులను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు.

యూరియా పంపిణీ చేయాలి

కన్నాయిగూడెం : రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు దుర్గం రాజు కుమార్ సోమవారం తెలిపారు. సాగు చేసిన పంటలకు సకాలంలో యూరియా అందించకుండా రైతులకు అరిగోస పెడుతోందని రాజు కుమార్ మండిపడ్డారు. పంటలు సాగుచేసిన రైతులకు యూరియా దొరకక రోజుల తరబడి ఎండలో క్యూలలో ఉండవలసిన పరిస్థితి ఉందన్నారు. ములుగులో జీతాలు ఇవ్వక ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నానో యూరియాపై అనాసక్తి

- ఎలా వాడాలో తెలియక ఇబ్బందులు పడుతున్న రైతులు
- అవగాహన కల్పించని అధికారులు



వరి పంట

వెంకటాపురం(కె): మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. సాగులో ఖర్చు తగ్గించుకోని అధిక దిగుబడులు సాధించేందుకు విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గుళిక రూపంలో ఉన్న యూరియాను వడటం వల్ల భూసారం దెబ్బతింటుందని యూరియా వాడకాన్ని తగ్గించేలా ద్రవరూపంలో నానో యూరియాను తీసుకువచ్చారు. నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన లేక పోవడంతో రైతులు గుళిక రూపంలో ఉన్న యూరియానే వాడుతున్నారు. అవగాహన లేకపోవడంతో నానో యూరియాను వాడేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. మండల వ్యవసాయ అధికారులు నానో యూరియా వాడకంపై గ్రామాల్లోకి వెళ్లి రైతులకు అవగాహన కల్పిస్తే రైతులు ముందుకు వచ్చే అవకాశం ఉందని పలువురు తెలుపుతున్నారు.

నానో యూరియాతో ప్రయోజనాలు..

నానో యూరియాతో రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. గుళికలుగా ఉండే యూరియా వాడకం వల్ల 30 శాతం మాత్రమే మొక్కకు వెళ్తుందని నానో యూరియా వాడకంతో 80 శాతం వెళ్తుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. యూరియా కొరత ఉన్న సమయంలో వ్యవసాయ అధికారులు నానో యూరియాపై రైతుల్లో అవగాహన కల్పించి నానో యూరియాను రైతులు వాడేలా చర్యలు చేపడితే రైతులకు కొంత మేర ఇబ్బందులు తప్పుతాయని మండల రైతులు వాపోతున్నారు. ఇప్పటికైన వ్యవసాయశాఖ అధికారులు నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం..



నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. సాధారణ యూరియా కంటే నానో యూరియా వాడకంతో పంటలకు మేలు. మొక్కకు ఎక్కువ మొత్తంలో త్వరితిగతిన చేరుతుంది.

–నవీన్, మండల వ్యవసాయ శాఖ అధికారి

ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు



బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న డీఎం అర్పిత

వాజేడు : కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం వరంగల్ –1 డిపో నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. మండల పరిధిలోని పేరూరు గ్రామంలో సోమవారం డిపో మేనేజర్ పుప్పాల అర్పిత, పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం అర్పిత మాట్లాడుతూ.. బస్ సర్వీస్ లేక పోవడంతో ఏజెన్సీ విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని. అలా కాకుండా ఉండేందుకు బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు, సాయంత్రం 4 గంటలకు విద్యార్థుల సమయానుకూలంగా బస్సు నడుస్తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామస్తులు, విద్యార్థులు ఉన్నారు.

కోతులనుంచి ప్రజలను కాపాడండి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

వాజేడు : మండలంలోని కోతుల బెడద ఎక్కువగా ఉందని, వాటిబారీ నుంచి ప్రజలను కాపాడాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ శ్రీకాంత్ నాయుడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల రఘుపతి మాట్లాడుతూ.. కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అవి ఇళ్లపై దాడి చేసి నష్టం చేస్తున్నాయని, పంటలను నాశనం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకు వచ్చి అటవీ శాఖ, గ్రామ పంచాయతీ ద్వారా కోతులను పట్టుకొని అడవిలో వదిలేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దామోదర్, కృష్ణ బాబు తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

ములుగు రూరల్ : తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు మొర్రి రాజుయాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం మల్లంపల్లి మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుకుంటున్నారని తెలిపారు. సకాలంలో రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వ పని చేస్తోందని ఆరోపించారు. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు చీదర్ల సంతోష్, రేణుకుంట్ల సంతోష్, చోటు మహ్మద్, కొమ్మాలు, సంపత్, గణపతి, రాకేష్, విష్ణు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచే వరకూ పోరాటం



ఏటూరునాగారం: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



వెంకటాపురం(ఎం)లో..



ములుగు: ధర్నా చేస్తున్న పింఛన్‌దారులు

ఏటూరునాగారం: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆసరా పెన్షన్లు పెంచే వరకూ పోరాటం చేస్తామని మాదిగ దండోరా జాతీయ నేత నెమలి నర్సయ్య, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ఎలిగంటి మోహన్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని దివ్యాంగుల సంఘం నాయకులు, పింఛన్‌దారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలాల శ్రీనన్న, శివనేని గీతక్క, జాషావ, వట్టం జనార్ధన్, లక్ష్మణ్, మల్లయ్య, మాణిక్యం, మహమ్మద్, ఖాదర్, సరస్వతి, నాగన్న, నారాయణరెడ్డి, ఖాదర్ పాల్గొన్నారు.

ములుగు/వెంకటాపురం(ఎం) : చేయూత పెన్షన్ దారులకు రూ.6వేల పింఛన్ అందించాలని కోరుతూ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పింఛన్‌దారులు ధర్నా నిర్వహించారు. అదేవిధంగా వెంకటాపురం తహసీల్దార్ కార్యాలయాన్ని ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ముట్టడించి తహసీల్దార్ గిరిబాబుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు చిగురు దేవేందర్, ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్, నాయకులు అల్లెపు రవి, మెట్టు సుజాత, సరిత, రెడ్డి ధనుంజయ్, సదానందం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌టీఎఫ్ బలోపేతానికి కృషి



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న నాయకులు

ములుగు : తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) బలోపేతానికి సంఘం సభ్యులు కృషి చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు అజ్మీరా రాజు నాయక్, దయాకర్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో మూడు మండలాల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఆర్‌టీఎఫ్ ఏటూరునాగారం మండల అధ్యక్షుడిగా లకావత్ సంకలాల్, గోవిందరావుపేట మండల అధ్యక్షుడిగా పెనుక సుధాకర్, తాడ్వాయి మండల అధ్యక్షుడిగా చేల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా ఈసం శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా సుధాకర్, నారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి జిల్లాలో టీఆర్‌టీఎఫ్ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తా..



ఎంపీ బలరాం నాయక్‌కు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

ములుగు: జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని మహబూబ్‌బాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఎంపీ బలరాం నాయక్‌ను ములుగు ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పిట్టల మధుసూదన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలిసి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిపత్రం అందించారు. స్పందించిన ఎంపీ బలరాంనాయక్ జర్నలిస్టుల ఇబ్బందులు పడకుండా వారి కోసం ఎంపీ సీడీఎఫ్ ఫండ్ నుంచి నిధులు కేటాయిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జంగిలి కోటేశ్వర్‌రావు, సుంకరి సంపత్‌రావు, రాజు, మాట్ల సంపత్, రాజేష్, నటరాజ్, సుమన్, వెంకన్న, స్వామి, మహేందర్ పాల్గొన్నారు.

పరిహారం ఇప్పించాలి



సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న కృష్ణార్జున్

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం ప్రాంత రైతులకు పంట నష్ట పరిహారం ఇప్పించాలని పంట నష్ట పరిహారం సాధన కమిటీ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. సోమవారం మేడారానికి వచ్చిన మంత్రి సీతక్కను పరిహారం సాధన కమిటీ అధ్యక్షుడు అల్లెం కృష్ణార్జున్, ఉపాధ్యక్షుడు గొంది రమేష్, కమిటీ సలహాదారుడు, మాజీ సర్పంచ్ చిడం బాబురావులు కలిసి విన్నవించుకున్నారు. జాతర సందర్భంగా రెండో పంట సాగు చేయకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పరిహారం ఇప్పించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు గొంది శ్రీధర్, సిద్దబోయిన శివరాజ్, సోలం వెంకటేశ్వర్లు, రైతులు మధు, చిర్ర సంజీవరెడ్డి ఉన్నారు.

విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ములుగు : తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జిల్లా అధ్యక్షుడు నక్క భిక్షపతి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కాంతారావుతో కలిసి ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21వ తేదీన హనుమకొండలో జరిగే ఆవిర్భావ దినోత్సవానికి జిల్లా, మండల, గ్రామాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జనగాం రవీందర్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సాగర్, జేఏసీ కన్వీనర్ ముంజాల భిక్షపతి, నాయకులు బోడ రాములు, బొమ్మకంటి రమేష్, దినాకర్, సాంబయ్య, అశోక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



జీపీఓలతో మాట్లాడుతున్న తహసీల్దార్

వెంకటాపురం(ఎం) : అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతుల సమస్యలు పరిష్కరించాలని వెంకటాపురం తహసీల్దార్ గిరిబాబు పిలుపునిచ్చారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జీపీఓగా విధుల్లో చేరిన వారితో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా జీపీఓలు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీ చంద్రశేఖర్, ఆర్ఐ సుధాకర్, జీపీఓలు పాల్గొన్నారు.

డైలీవేజ్ వర్కర్లను పర్మనెంట్ చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దావూద్



వినతిపత్రం ఇస్తున్న దావూద్, డైలీవేజ్ వర్కర్లు

ఏటూరునాగారం: ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలో పనిచేసే డైలీవేజ్ వర్కర్లకు టైం స్కేల్ ఇస్తూ జీఓ నంబర్ 64ను రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దావూద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో చేపట్టిన డైలీవేజ్ వర్కర్ల సమ్మె నాలుగో రోజుకు చేరడంతో ఐటీడీఏ ఎదుట ధర్నా చేపట్టి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఏపీఓ వసంతరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ... రాష్ట్రంలో సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో, హాస్టళ్లలోని డైలీవేజ్ వర్కర్లను పర్మనెంట్ చేయాన్నారు. ఈ సమ్మెకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జర దామోదర్, జిల్లా అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు కోరం చిరంజీవి, తోలెం కృష్ణయ్యలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాగలక్ష్మీ, భాగ్యలక్ష్మీ, సారబాబు, ఇందిరా, సుమలత, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

అరెస్టులు చేసి అంగన్‌వాడీల ఉద్యమాన్ని ఆపలేరని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్ హెచ్చరించారు. అంగన్‌వాడీ టీచర్లు అండ్ హెల్పర్స్ సీఐటీయూ అనుబంధ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారం కోసం సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా మంత్రుల ఇళ్ల ముట్టడించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. దీంతో మండలంలోని కొంతమంది అంగన్‌వాడీ టీచర్లను ఉదయాన్నే పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా స్పందించిన దావూద్ ప్రభుత్వ విధానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో నాగలక్ష్మీ, ఎట్టి లక్ష్మీ, ఇందిరా, సోమలక్ష్మీ పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వకుంటే పనిమానేస్తాం..



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఏటూరునాగారం : గ్రామ పంచాయతీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లకు రెండు నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని, వేతనాలు ఇవ్వకుంటే పనిమానేస్తామని కార్మికులు సోమవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్మికులు మాట్లాడుతూ.. మూడేళ్ల నుంచి సబ్బులు, దుస్తులు, కొబ్బరి నూనెలు ఇవ్వడం లేదని ఆరోపించారు. వేతనాలు సక్రమంగా ఇవ్వకపోతే బతుకమ్మ పండుగకు ఎలా చేసుకోవాలని ప్రశ్నించారు. ఇటీవల ఓ కార్మికుడు వేతనాలు రాక, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నప్పటికీ ప్రభుత్వానికి, అధికారులు కనువిప్పు కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, పండుగ బోనస్ కూడా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రణయ్, సమ్మక్క, లక్ష్మీ, లాలు, రాంబాబు, వెంకన్న, చంద్రయ్య, రాజయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

డీడీ బాధ్యతలను లంబాడీలకు ఇవ్వొద్దు

- ఆదివాసీ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ సుమన్



మాట్లాడుతున్న దబ్బకట్ల సుమన్

ఏటూరునాగారం: ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ ఐటీడీఏ డీడీ పోస్టును లంబాడీ వర్గానికి చెందిన వ్యక్తులకు ఇస్తే సహించేది లేదని ఆదివాసీ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ దబ్బకట్ల సుమన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్(విద్యశాఖ) పోస్టును లంబాడీలకు ఇవ్వొద్దని ఐటీడీఏ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఏటూరునాగారం ఐటీడీఏ ఆవరణలో ఆదివాసీ మహిళ సంఘాల జేఏఎసీ జిల్లా చైర్మన్ చేలా శమంతకమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏఎసీ)చైర్మన్ దబ్బకట్ల సుమన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీడీగా అర్హత కల్గిన ఆదివాసీలకే పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలక గంగా, రాధిక, మహాలక్ష్మీ, రవివర్మ, అంజిబాబు, ప్రాణేష్ పాల్గొన్నారు.

‘బహుజన బతుకమ్మ’ కరపత్రం ఆవిష్కరణ



మాట్లాడుతున్న సదానందం

గోవిందరావుపేట : ఈ నెల 26వ తేదీన ములుగు జిల్లా పెద్దాపూర్‌లో నిర్వహించే బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సామ పూలక్క విగ్రహం వద్ద జిల్లా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల భిక్షపతి ఆధ్వర్యంలో బహుజన బతుకమ్మ కార్యక్రమ కరపత్రాన్ని సదానందం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి విధ్వంసం అంటేనే ప్రజలపై యుద్ధమని, ప్రకృతికి మరో రూపం స్త్రీ అని అన్నారు. గుట్టలను, అడవులను ధ్వంసం చేయడంతో ప్రజల జీవన విధానం ఛిన్నాభిన్నం అయ్యిందని, మోదీ, అమిత్ షాల నేతృత్వంలో జరిగే నరమేధం కగార్ ఆపరేషన్ హత్యకాండలో భాగమే అని అన్నారు. అభయారాణ్యాల పేర ఆదివాసులను అడవికి పరాయి వారిని చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలపై జరుగుతున్న హత్యాచారాలకు, లైంగిక వేధింపులకు, హత్యకాండలను నిరసిస్తూ పూల కవాతుతో బహుజన బతుకమ్మను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ములుగు: నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క



ములుగు రూరల్: సాయం అందజేస్తున్న రమేశ్‌రెడ్డి

ములుగు : ములుగు పట్టణ కేంద్రానికి చెందిన దుబాసి లక్ష్మీనర్సమ్మ సోమవారం అనారోగ్యంతో మృతిచెందింది. కాగా బాధిత కుటుంబాన్ని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శించారు. లక్ష్మీనర్సమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేశ్ రెడ్డి, నాయకులు వేముల భిక్షపతి, పోరిక విజయ్‌రాం నాయక్, గొర్రె సమ్మయ్య, అనుముల సురేష్, గండి కుమార్, వేల్పుల సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మీనర్సమ్మ మృతిచెందిన సమాచారం తెలుసుకున్న మంత్రి ధనసరి సీతక్క బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, నాయకులు చింతనిప్పుల భిక్షపతి, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్ : ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన కవ్వంపల్లి ప్రకాశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేశ్ రెడ్డి పరామర్శించారు. సోమవారం బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. అమర్‌సింగ్, దేవరనేని స్వామిరావు, భాస్కర్, రాజాహుస్సేన్, సిరికొండ రవి, అంకుష్, లియకత్ అలీ, అజార్, రాములు, సత్యేందర్‌రావు, ఐలయ్య, సంపత్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.